ప్రజాశక్తి

శనివారం 10 ఆగస్టు 2024 — 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

గుంటూరులో నిరసన

నరసరావుపేటలో నిరసన

కార్పొరేట్ అనుకూల విధానాలు తిప్పికొట్టాలి

- వ్యవసాయాన్ని, కార్మిక హక్కులను కాపాడుకోవడానికి ఐక్యంగా ఉద్యమించాలి
- రైతు, కార్మిక సంఘాల నాయకుల పిలుపు
- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో క్విట్ కార్పొరేట్ నిరసనలు

ప్రజాశక్తి-గుంటూరు,తాడేపల్లి,పల్నాడుజిల్లా

బ్రిటీషు పాలకులకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలో చేపట్టిన క్విట్ ఇండియా పిలుపు స్ఫూర్తితో... దేశాన్ని కార్పొరేట్లకు దోచి పెడుతున్న బిజెపి విధానాలను తిప్పికొట్టాలని రైతు, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. దేశ వ్యాప్త పిలుపులో భాగంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో శుక్రవారం క్విట్ కార్పొరేట్స్ నిరసనలు చేపట్టారు. ఇందులో భాగంగా గుంటూరు నగరంలోని శంకర్‌విలాస్ సెంటర్‌లో సిఐటియు నగర పశ్చిమ కమిటీ ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, ఎఐటియుసి నగర అధ్యక్షులు రావుల అంజిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, ఏ.పి రైతు సంఘం జిల్లా నాయకులు పచ్చల శివాజీ, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఉల్లిగడ్డ నాగేశ్వరరావు మాట్లాడారు. కార్పొరేట్ల లాభాలు పెంచే విధానాలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తోందని, మరోవైపు సామాన్యులపై భారాలు మోపుతోందని విమర్శించారు. ఇటీవల కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉందని, కార్పొరేట్లకు ఆదాయ పన్నులు తగ్గించి, పేద మధ్యతరగతిపై పన్నుల భారం మోపిందని విమర్శించారు. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందని, రైతులపై కాన్వాయ్‌తో దాడి చేసి ప్రాణాలు తీసిన కేంద్రమంత్రి కుమారుడిపై చర్యలేమీ తీసుకోలేదని మండిపడ్డారు. కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్లకు అనుకూలమైన లేబర్ కోడ్స్ అమలుకు పూనుకుంటుందని, న్యాయ చట్టాల పేరుతో రవాణా రంగ కార్మికులు, ప్రజలపై కఠినమైన శిక్షలు విధించేందుకు సిద్ధమైందని చెప్పారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ కార్మికులు, రైతులు ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏరువాక రైతు సంఘం నాయకులు వేల్పూరి నాగేశ్వరరావు, 2లో

తాడేపల్లి పట్టణం ఉండవల్లి వద్ద నిరసనలో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

ఆదాయం ఉన్నా అభివృద్ధి సున్నా

- ఖజానాకు చేరాల్సిన సొమ్ము నేతల జేబుల్లోకి...
- అధికారుల అండతో కార్పొరేషన్‌లో కొనసాగుతున్న అక్రమాలు
- నూతన ఎమ్మెల్యేలకు అంతుబట్టని వ్యవహారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు కార్పొరేషన్‌కు ఆదాయ వనరులున్నా అభివృద్ధికి నిధులు ఉండటం లేదు. చిన్నపాటి మరమ్మతులకు సైతం నిధులు లేవనే సమాధానం వస్తోందని ఎమ్మెల్యేలు వాపోతున్నారు. 2లో

గుంటూరు కమిషనర్‌గా శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు కార్పొరేషన్ కమిషనర్‌గా పి.శ్రీనివాసులు నియమితులయ్యారు. ఆయన చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టరుగా పనిచేస్తూ గుంటూరుకు బదిలీ అయ్యారు. గత నెలలో కమిషనర్‌గా నియమితులైన యువ ఐఎఎస్ అధికారి కొత్తమాసు దినేష్‌కుమార్ విధుల్లో జాయిన్ కాలేదు. దీంతో ఇన్‌ఛార్జి కమిషనర్‌గా ఆర్‌జెడి సూర్యదేవర హరికృష్ణకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం దినేష్‌కుమార్‌ను ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఎమ్‌డిగా నియమించి ఆయన స్థానంలో శ్రీనివాసులను నియమించారు.

సాగర్ ప్రాజెక్టు గేట్ల నుండి విడుదలవుతున్న నీరు. ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి విడుదల (ఇన్‌సెట్)

జలాశయాలకు కొనసాగుతున్న ప్రవాహం

నాగార్జున సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీకి భారీగా వరదనీరు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కృష్ణా పరివాహక ప్రాంతంలో జలాశయాలన్నీ కళకళలాడుతున్నాయి. శుక్రవారం రాత్రి 10 గంటలకు అందిన సమాచారం ప్రకారం ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీశైలం నుంచి 3.92 లక్షల క్యూసెక్కులు నీరు వస్తుండగా 4.44 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు వస్తోంది. సాగర్ జలాశయంకు 2.92 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా సాగర్ 26 గేట్లు ఎత్తి 2.76 లక్షల క్యూసెక్కులనీరు దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 587.1 అడుగుల మేరకు నీటి నిల్వ ఉంది. పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312 టిఎంసీలుగా కాగా ప్రస్తుత నీటి నిల్వ 305 టిఎంసిల నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు. పులిచింతలకు ఎగువ నుంచి 2.45 లక్షల క్యూసెక్కులు వస్తుండగా దిగువకు 2.32 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. పులిచింతలలో గరిష్ట నీటి నిల్వ 45.77 టిఎంసీలు కాగా ప్రస్తుతం 35.24 టిఎంసీల నీరు నిల్వఉంది. పులిచింతల నుంచి వస్తున్న నీటిని ప్రకాశం బ్యారేజికి మళ్లిస్తున్నారు. వచ్చిన నీటిని వచ్చినట్టు బ్యారేజి నుంచి దిగువకు విడుదల చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం బ్యారేజికి ఉన్న 70 గేట్ల నుంచి 2.75 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. మరో 13,477 క్యూసెక్కుల నీటిని తూర్పు, పశ్చిమ డెల్టా, గుంటూరు ఛానల్ కాల్వలకు విడుదల చేస్తున్నామని అధికారులు తెలిపారు. ప్రకాశం బ్యారేజి దిగువన, ఎగువన కృష్ణాతీర ప్రాంతంలోని గ్రామాల్లో పొలాల్లోకి నీరు చేరింది. దీంతో తొలకరి పంటలు ముంపునకు గురవుతున్నాయి.

విద్యతోనే ఆదివాసుల అభ్యున్నతి

- 150 మంది గిరిజన డీఎస్సీ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ
- నెలలో ఒకరోజు ఎస్టీ, ఎస్సీలకు ప్రత్యేకంగా గ్రీవెన్స్
- ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో గుంటూరు, పల్నాడు కలెక్టర్లు

గుంటూరులో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి, నరసరావుపేటలో జ్ఞాపికలు ఇస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

విద్య ద్వారానే ఆదివాసుల అభివృద్ధి సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు చెప్పారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరులోని స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో, నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గుంటూరులో కలెక్టర్ నాగలక్ష్మి, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, నగర డిప్యూటీ మేయర్ షేక్.సజీలా పాల్గొన్నారు. తొలుత సేవాలాల్ మహారాజ్, ఏకలవ్య, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చెంచులక్ష్మీ, వెన్నెలగంటి రాఘవయ్య చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆదివాసీల జనాభా 3 శాతం వుందని, ప్రభుత్వం గిరిజనులకు అత్యంత ప్రాధాన్యమిస్తూ అనేక 2లో

కార్పొరేట్ అనుకూల విధానాలు తిప్పికొట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, సిఐటియు తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు ఎస్.కె కాశీం వలి, కె.మాల్యాద్రి ఎస్.కె షకీలా పాల్గొన్నారు.

ఉండవల్లి సెంటర్‌లో నిరసన చేపట్టగా రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడారు. కార్పొరేట్ వ్యవసాయం వద్దని, రైతు సంక్షేమమే ముద్దని, ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో వ్యవహరించి రైతులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని, వ్యవసాయాన్ని కాపాడాలని కోరారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని, రైతు ఆత్మహత్యలు లేని పాలన అందిస్తానని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు మద్దతు ధర కల్పిస్తామని పదేళ్ల క్రిత హామీ ఇచ్చిన మోడీ వాటిని తుంగలో తొక్కారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ కంపెనీలకు రైతుల భూములను దారాదత్తం చేయడానికి సిద్ధమయ్యారని, అందులో భాగంగానే మూడు వ్యవసాయ నల్లచట్టాలను తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దానికి వ్యతిరేకంగా ప్రపంచ దృష్టిని ఆకర్షించిన రైతు ఉద్యమానికి దడిసి నల్లచట్టాలను ఉపసంహరించుకున్నారని చెప్పారు. అయితే ఈ సందర్భంగా పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదని మండిపడ్డారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ రైతులు తమ భూముల రక్షించుకోవడానికి పోరాటాలకు సిద్ధమవ్వాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం, వివిధ ప్రజా సంఘాల నాయకులు డి.వెంకటరెడ్డి, బి.దుర్గారావు, భాస్కరరెడ్డి, పి.వీరాస్వామి, పి.కృష్ణ, ఆర్‌వి రాఘవయ్య, కె.కరుణాకరరావు, రామారావు, పి.రాఘవులు, కె.వెంకటయ్య, వై.బర్నబస్, టి.వెంకటయ్య, కె.మేరి పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని తపాలా కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయం వరకు ప్రదర్శన చేశారు. రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ కార్పొరేట్ కబంధ హస్తాల నుంచి వ్యవసాయ రంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలు అత్యధిక లాభాలు దండుకుంటున్నారని, మరోవైపు నిరుద్యోగం, గ్రామీణ దారిద్ర్యం, ద్రవ్యోల్బణం ఆహార ద్రవ్యోల్బణం రోజురోజుకు పెరిగిపోతూ ప్రజా జీవానాన్ని భారం చేస్తున్నాయని చెప్పారు. వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాల్లోకి అదానీ, అంబానీ తదితర కార్పొరేట్ కంపెనీలు విత్తన, పురుగు మందుల వ్యాపారాన్ని హస్తగతం చేసుకొని అన్నదాతల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. పాడి పరిశ్రమను అమూల్ సంస్థకు అప్పజెప్పాలని కేంద్ర కుట్ర పన్నుతోందని, ఇదే జరిగితే పాడిపరిశ్రమ అతలాకుతలం అవుతుందని హెచ్చరించారు. రైతుల రుణాలు మాఫీ చేస్తే ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందని చెప్పే పాలకులు, కార్పొరేట్ కంపెనీలకు రూ.14.50 లక్షల కోట్లు ఎందుకు రద్దు చేశారని నిలదీశారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల బిగించాలనే కేంద్ర నిర్ణయం వల్ల వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి వెళ్తుందన్నారు. అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు చట్ట సవరణ చేసి, గిరిజనులను భూముల నుండి వెళ్లగొట్టేందుకు కేంద్రం కుట్ర పన్నిందని విమర్శించారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ కార్మికులు ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేందుకు పూనుకుంటుందని, దీనివల్ల కార్మిక వర్గం మరోసారి బానిసలుగా మారిపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామారావు మాట్లాడుతూ సాగు రంగంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న కౌలు రైతులకు ప్రభుత్వం నుండి ఎటువంటి భరోసా లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.శివ కుమారి మాట్లాడుతూ కార్మిక హక్కులు రక్షించుకునేందుకు ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎల్‌ఐసి ఏజెంట్స్ యూనియన్ నాయకులు నబీ బాజీ మాట్లాడుతూ దేశంలో కీలక బీమా రంగమైన ఎల్‌ఐసిని ప్రైవేటు వ్యక్తుల పరం చేసేందుకు కేంద్రం పన్నుతున్న కుట్రలను ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో షేక్ సిలార్ మసూద్, కోండ్రు ఆంజనేయులు, వైదన వెంకట్, షేక్ మస్తాన్‌వలి, యు.రంగయ్య పాల్గొన్నారు.

ఆదాయం ఉన్నా అభివృద్ధి సున్నా

(మొదటి పేజీ తరువాయి)

వాస్తవ పరిస్థితి ఎమ్మెల్యేలకు అంతుబట్టడం లేదు. కొనేళ్లుగా కార్పొరేషన్‌లో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఈ పార్టీ నాయకులు అన్ని వ్యవహారాల్లో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. వీరిని నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం వీరితో కుమ్మక్కై మీకింత... మాకింత అనే విధానంతో కార్పొరేషన్ ఆదాయానికి గండికొడుతూ తమ జేబులు నింపుకొంటున్నారు.

2014 నుంచి 2019 మధ్య కార్పొరేషన్‌కు కౌన్సిల్ లేదు. దీంతో అధికారులు చెప్పిందే వేదం. వీరిని కూడా తమ వైపునకు తిప్పుకొని అప్పట్లో టిడిపి నాయకులు చక్రం తిప్పారు. హోర్డింగ్‌ల ద్వారా రావాల్సిన ఆదాయాన్ని కార్పొరేషన్‌కు రాకుండా నాయకులు, హోర్డింగ్ నిర్వహణా ఏజెన్సీదారులు కలిసి పంచుకొంటున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో 2018లో కమిషనర్‌గా వచ్చిన శ్రీకేష్ లత్కర్ హోర్డింగ్‌ల వ్యవహారంపై అధ్యయనం చేసి రూ.8 నుంచి రూ.9 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. ప్రజల నుంచి ఎడ్వర్‌టైజ్‌మెంట్ రూపంలో రూ.లక్షలు వసూలు చేస్తూ కార్పొరేషన్‌కు అరకొరగా చెల్లిస్తున్నారు. 2022 వరకు ఈ ఆదాయం రూ.3 కోట్ల వరకు దాటలేదు. ఇటీవల కమిషనర్ కీర్తి వచ్చిన తరువాత ఈ ఆదాయం రూ.5 కోట్లకు చేరింది. రూ.7 కోట్ల వరకు వసూలు చేయవచ్చునని ఆమె ఒక అంచనా వేసి డిమాండ్ కల్పించి వెళ్లారు. కానీ దీనిపై తగిన చర్యలు లేవు. పట్టణ ప్రణాళిక విభాగంలో నెలకొన్న అవినీతి అక్రమాల వల్ల హోర్డింగ్ నిర్వహకుల నుంచి కార్పొరేషన్‌కు రావాల్సిన ఆదాయం రావడం లేదు. విజయవాడ కార్పొరేషన్‌లో రూ.90 కోట్ల వరకు హోర్డింగ్‌లపై ఆదాయం వస్తుండగా గుంటూరులో రూ.9 కోట్లు కూడా రావడం లేదు. దీనిపై ఇప్పటి వరకు ఐఎఎస్ అధికారులు ఎన్ని సంస్కరణలు చేసినా ఆదాయం పెరగకుండా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వారే గండికొడుతున్నారు. ఇందుకు అధికారులు సహకరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

చిరు వ్యాపారుల నుంచి వసూలు చేసే ఆశీలు ఆగిపోయింది. ఆశీలు ద్వారా రూ.5 కోట్ల వరకు ఆదాయం వస్తుండగా కొంత మంది వైసిపి నాయకులు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు. దీంతో ఆశీలు వసూలు ఆపివేశారు.కానీ పలువురు కార్పొరేటర్లు అనధికారికంగా ఆశీలు వసూలు చేస్తున్నారు. ఈ ఆదాయం కార్పొరేషన్ ఖజానాకు చేరకుండా నేతల జేబుల్లోకి వెళ్తోంది. ట్రేడ్ లైసెన్సుల జారీలో కూడా భారీగా అక్రమాలు చోటుచేసుకుంటున్నారు. రెండేళ్ల క్రితం నగరంపాలెంలో ఒక ఆస్పత్రికి ట్రేడ్ లైసెన్సుకు అధికారికంగా రూ.50 వేలు రశీదు ఇచ్చి రూ.15 లక్షలు అనధికారికంగా వసూలు చేశారు. ఈ ఆస్పత్రి ప్రస్తుత పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి భర్త రామచంద్రరావుది కావడంతో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఈ డబ్బు తీసుకున్న వైసిపి నేతల గొంతులో వెలక్కాయపడింది. తమ వద్ద వైసిపి నాయకులు డబ్బు తీసుకున్న మాట వాస్తవమేనని తాము వైసిపి నాయకుల బాధితులమేనని ఎమ్మెల్యే మాధవి ఇటీవల మీడియా సమావేశంలో చెప్పారు.

వాణిజ్య సంస్థల నుంచి వసూలు సేకరిస్తున్న చెత్తలో కూడా పెద్ద ఎత్తున నిధులు దారిమళ్లుతున్నాయి. కోట్ల రూపాయిలు సంబంధిత కాంట్రాక్టర్లు వసూలు చేసుకుంటూ కార్పొరేషన్‌కు రూ.వేలల్లో చెల్లిస్తున్నారు. ఈ విషయం ఇటీవల కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమీక్షలో బహిర్గతమైంది. తాజాగా టెండర్లు పిలిచి ప్రజల నుంచి వసూలు చేస్తున్న సొమ్మును కార్పొరేషన్‌కు వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. తూర్పు, పశ్చిమ మాజీ ఎమ్మెల్యేల బినామీల ఈ వ్యవహారంలో కీలక

భూమిక పోషిస్తున్నారని కేంద్ర మంత్రికి పలువురు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన వెంటనే స్పందించారు. ఖాళీ స్థలాల పన్నులు, భవన నిర్మాణాలకు సంబంధించి రావాల్సిన ఆదాయం రాకుండా అధికారులు, రాజకీయ నాయకులు అడ్డుకుంటున్నారు. మరో వైపు నగరంలో ఆస్తిపన్ను, వృత్తి పన్నుల రూపంలో ఏటా రూ.10 కోట్ల వరకు పెరుగుతోంది. వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన క్యాపిటల్ వ్యాల్యు విధానం వల్ల ఆదాయం పెరిగినా పాత బకాయిలు మాత్రం వసూలు కావడం లేదు. మరో వైపు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు లేవని చెప్పి అధికారులు తప్పించుకుంటున్నారు. ప్రధానంగా విలీన గ్రామాల పరిస్థితి దయనీయంగా ఉంది. గ్రామాలుగా ఉన్నప్పుడే తమ పరిస్థితి బాగుందని, నగరంలో విలీనం అయిన తరువాత తమను ఎవ్వరూ పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. కార్పొరేషన్‌లో తాజా పరిణామాలపై అధ్యయనం చేసిన ఎమ్మెల్యేలను కూడా తమ వైపునకు తిప్పుకోవడానికి వైసిపి నేతలు ప్రయత్నిస్తున్నారని తెలిసింది.

విద్యతోనే ఆదివాసుల అభ్యున్నది

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలు చేపడతోందని చెప్పారు. కొన్ని గ్రామాల్లో ఎస్టీ కాలనీల్లోని పిల్లలు పాఠశాలల్లో చేరలేదని, వారిని చేర్పించేందుకు అధికార యంత్రాంగం కృషి చేస్తోందని అన్నారు. అర్హులైన 150 మంది అభ్యర్థులకు త్వరలో ఉచిత డిఎస్‌సి కోచింగ్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ ఆదివాసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబాటుకు ఉన్న కారణాలను ప్రశ్నించుకోవాలన్నారు. గిరిజన జాతి బాగుపడాలంటే పిల్లలు బాగా చదవాలని, వారి కోసం ప్రణాళికలు, బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ ఆదివాసీలు ప్రకృతికి దగ్గరగా ఉంటారని, ఆప్యాయత అనురాగాలు కలిగిఉంటారని అన్నారు. ఆదివాసీల అభ్యున్నతి కోసం పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తులందర్నీ స్మరించుకోవడం సంతోషంగా వుందన్నారు. గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లాలో గిరిజన భవన్ నిర్మించాలని, గిరిజన హాస్టల్స్‌లో మెనూ సక్రమంగా అమలు చేయాలని, మెస్‌ఛార్జీలు అడ్వాన్స్‌గా అందించాలని కోరారు. పాఠ్య పుస్తకాల్లో గిరిజన చరిత్రను చేర్చాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శిరీష, బీసీ కార్పొరేషన్ ఈడి దుర్గాబాయి, పంచాయతీ రాజ్ ఎస్‌ఇ గుర్రం బ్రహ్మయ్య, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఏకలవయ్య, అల్లూరి, రాఘవయ్య విగ్రహాలకు నివాళి

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక నాజ్‌సెంటర్ వద్ద ఏకలవ్య, అల్లూరి సీతారామరాజు, వెన్నలగంటి రాఘవయ్య విగ్రహాలకు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్‌తో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్డీవో పి.శ్రీకర్, డిటిడబ్ల్యూఒ శిరీష, గుంటూరు పశ్చిమ తహశీల్దార్ నగేష్, జిల్లా న్యూక్లియస్ అధికారి డాక్టర్ లక్ష్మా నాయక్, డీడీ హార్టికల్చర్ రవీంద్ర వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నరసరావుపేట కార్యక్రమంలో నృత్య ప్రదర్శన

డీఎస్సీ పరీక్ష రాసే 150 మంది పల్నాడు జిల్లాకు చెందిన అభ్యర్థులకు ఉచిత శిక్షణిస్తామని, ఈ అవకాశాన్ని గిరిజన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టరేట్‌లో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సేవాలాల్ మహారాజ్, ఏకలవ్య, వెన్నెలగంటి రాఘవయ్య, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 1.44 లక్షల మంది గిరిజనులు ఉన్నారని, ఇప్పటికి 1.60 లక్షలు ఉండవచ్చని అన్నారు. వెల్దుర్తి, మాచర్ల, మాచవరం, బొల్లాపల్లిలో ఎక్కువ మంది గిజనులు ఉన్నారన్నారు. 11 గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలో 2377 మంది చదువుతున్నారన్నారు. ఆశ్రమ పాఠశాలలో 1107 మంది, 3 గిరిజన కళాశాల వసతి వసతి గృహాల్లో 239 మంది విద్యని అభ్యసిస్తున్నారన్నారు. కొన్ని గిరిజన పాఠశాలలో ప్రహరీలు, మరుగుదొడ్లు లేవని, వాటి నిర్మాణానికి చర్యలు చేపడగామని చెప్పారు. ప్రధాన మంత్రి జనమాన్ పథకం ద్వారా వసతులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని ఆదేశించామన్నారు. 134 మందికి సుమారుగా 160 ఎకరాల పట్టాలిచ్చామని, రానున్న రోజుల్లో గిరిజనులకు అటవీ భూమి పంపిణికి చర్యలు చేపడతామని ప్రకటించారు. నెలలో ఒకరోజు ఎస్టీ, ఎస్సీలకు ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహిస్తామన్నారు. అనంతరం డిఆర్‌ఒ కె.వినాయకం, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి లోతేటి వరలక్ష్మి మాట్లాడారు. గతేడాది పదో తరగతిలో ప్రతిభ చాటిన ఈశ్వర నాయక్, వెన్నెల భాయ్, అభిషేక్ నాయక్, లావణ్యకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ఆదివాసి విద్యార్థుల నృత్యం ఆకట్టుకుంది. జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, గిరిజన సంఘాల నాయకులు కోటా నాయక్, శ్రీను నాయక్, రాంబాబు నాయక్, కృష్ణా నాయక్, హీరాలాల్ నాయక్, చిన్నప్ప పాల్గొన్నారు.

ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్‌పై లైంగిక వేధింపుల కేసు

ప్రజాశక్తి - తెనాలి

మహిళా హెడ్ కానిస్టేబుల్‌పై లైంగిక వేధింపులకు పాల్పడిన ఇన్‌స్పెక్టర్‌పై కేసు నమోదైంది. జిఆర్పీ ఎస్‌ఐ వెంకటాద్రి వివరాల ప్రకారం.. తెనాలి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్)లో ఎం.సుహాసిని హెడ్‌కానిస్టేబుల్‌గా పని చేస్తోంది. ఆమెతో పాటు ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న అబ్దుల్ ఖలీల్ తనతో అసభ్యంగా మాట్లాడుతున్నాడని, గతనెల 19న తనను తాకడంతో పాటు వెనుక నుండి పట్టుకున్నాడని, ఆర్పీఎఫ్ స్టేషన్‌పై ఉన్న రెస్ట్ రూమ్‌కు రావాలని వేధించటంతో బాధితురాలు జీఆర్పీ పోలీసులను ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్‌పై కేసు నమోదు చేసినట్లు జీఆర్పీ ఎస్‌ఐ శుక్రవారం రాత్రి తెలిపారు.

విగ్రహానికి పాలాభిషేకంతో నిరసన

ప్రజాశక్తి - తాడికొండ

విజయవాడలో అంబేద్కర్ విగ్రహం వద్ద శిలాఫలకాన్ని ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ వైసీపీ నాయకులు తాడికొండ పోలీస్ స్టేషన్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన చేపట్టారు విగ్రహానికి పాలాభిషేకం చేశారు. వైసిపి మండల అధ్యక్షులు బి.వెంకటేశ్వరరెడ్డి, నాయకులు కె.శేషగిరిరావు, త్రివేణి, పోలారెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

అమరావతికి కొత్త సిఐగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి

మండల పోలీస్ సర్కిల్‌కి నూతనంగా సిఐ శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒంగోలులోనే డిటిసి నుండి నూతనంగా అమరావతి సిఐగా బాధ్యతలు స్వీకరించినట్టు తెలిపారు. నిత్యం యాత్ర స్థలంగా ప్రసిద్ధి చెందిన అమరావతిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగబాధ్యతలు చేపట్టిన ఆయనను పోలీస్ సిబ్బంది పలువురు అభినందించారు.

రేషన్ దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండల కేంద్రములో విజిలెన్స్ అధికారులు, సిఎస్ డిటి పద్మజ షాపు నంబర్ 30లో తనికీలు చేశారు. సాధారణ తనిఖీలులో భాగంగా చేస్తున్నాము అని అన్నారు. పలు రికార్డులు, సరుకు తనిఖీలు చేయగ అన్ని సక్రమంగా ఉన్నాయి అని సిఎస్ డిటి తెలిపారు. ప్రత్తిపాడు సచివాలయం 1 వీఆర్వో రవి,విఆర్ఎ లు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి

ప్రజాశక్తి - క్రోసూరు

ఈ నెల 7వ తేదీన అచ్చంపేట వేబ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదానికి గురైన క్రోసూరు విద్యానగర్‌కి చెందిన తమ్మాజగదీష్ రెడ్డి(22) శుక్రవారం మృతి చెందాడు. తమ కుమారుడు అమెరికా వెళ్లి పోతాడనుకున్న కలలు క్షణాల్లోనే రోడ్డు ప్రమాదం కబళించిందని యువకుని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పాలకేంద్రం నిర్వహిస్తున్న తమ్మాప్రసాదరెడ్డి, సామ్రాజ్యం దంపతుల ఇద్దరు కుమారుల్లో రెండవ కుమారుడు తమ్మాజ జగదీష్‌రెడ్డి. ఈనెల 13న ఇంటర్వ్యూకి హాజరుకావాల్సి ఉండగా తమ కొడుకు ఇలా మృత్యువాత పడడం తమను కలిచివేసిందని తల్లిదండ్రులు కన్నీళ్లు పెట్టుకున్నారు.

మహిళ అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - నాదెండ్ల

ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మండలంలోని గణపురం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు కథనం మేరకు.. గణపవరం గ్రామానికి చెందిన మస్తాన్‌బీ భర్త నాగూర్‌సాహెబ్ గత మూడునెలల కిందట చనిపోయాడు. ఉన్న తనకి ఇల్లు లేక గ్రామంలోని పీర్ల చావిడికి చెందిన గదులలో ఉంటుండేది. అక్కడే ఒరిస్సాకు చెందిన రాజు అనే అతను గత మూడు రోజుల ఉన్నాడు. ఉన్నట్టుండి మస్తాన్‌బి(45) గణపురం శివాలయం సమీపంలో వాటర్ ప్లాంట్ వద్ద శుక్రవారం హత్యగావించబడింది. దీనిపై అనుమానాలు ఉండగా మస్తాన్‌బీ చిన్నకూతురు జాన్‌బి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - నాదెండ్ల

నాదెండ్ల మండలంలోని నాదెండ్ల రైతుసేవ కేంద్రంలో శుక్రవారం అధికారులకు, ప్రజలకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-2005పై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి ఎ.హరిప్రసాద్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యతను ప్రజలందరూ తెలుసుకోవాలన్నారు. ప్రతి అధికార యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారితనం తీసుకురావడం కోసం ఈ చట్టం తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్‌తో పాటు గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, రైతులు వివిధ గ్రామాల పౌరులు పాల్గొన్నారు.

ఇది ప్రజాస్వామ్యంపై దాడి మాజీ ఎమ్మెల్యే నంబూరు

ప్రజాశక్తి - బెల్లంకొండ

విజయవాడలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ న్యాయమహా శిల్పంపై దాడి చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్టేనని వైఎస్ఆర్‌సిపి పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు అన్నారు. ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పచ్చమూకలపై మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి మెప్పు పొందాలే తప్ప గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల శిలాఫలకాలపై దాడి చేసి కాదన్నారు. గతంలో ఎప్పుడూ ఈ సంస్కృతి లేదని, ఈ విషసంస్కృతిని ప్రజాస్వామ్య వాదులు అంతా ఖండించాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం రాష్ట్రంలో పూర్తిస్థాయిలో శాంతిభద్రతలు నెలకొల్పి దాడులు జరగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రేషన్ షాపులపై 6ఎ కేసు నమోదు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని రేషన్ షాపులపై సివిల్ సప్లై అధికారులు తనిఖీలు చేపట్టారు. కొండ్రముట్ల షాపు నెంబర్ 18, కొండ్రముట్లపాలెం షాపు నెంబర్ 3, అగ్నిగుండాల షాపు నెంబర్ 1, ఊడిజర్ల షాపు నెంబర్ 23లలో సరుకులలో వ్యత్యాసాలను పరిశీలించారు. కొండ్రముట్ల షాప్ నెంబర్ 18లో 9.20క్వింటాలు రేషన్ బియ్యం అధికంగా ఉన్నట్లు గుర్తించారు. అలాగే అగ్నిగుండాల షాప్ నెంబర్ 1 లో 6.80 క్వింటాల రేషన్ బియ్యం తక్కువగా ఉండటంతో ఇద్దరు డీలర్లపై 6 ఎ కేసు నమోదు చేసినట్లు తనిఖీ అధికారులు తెలిపారు. కొండ్రముట్లపాలెం, ఊడిజెర్ల రేషన్ షాపులలో అన్ని సక్రమంగా ఉన్నాయన్నారు.

మాచర్ల టౌన్ సిఐగా ప్రభాకర్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల టౌన్ సిఐగా పచ్చిపాలు ప్రభాకర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఉద్యోగబాధ్యతల్లో ఉన్న బ్రహ్మయ్య బదిలీ కావడంతో ప్రభాకర్ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా సిఐ ప్రభాకర్ మాట్లాడుతూ ట్రాఫిక్‌పై దృష్టి సారిస్తానన్నారు.

విద్యార్థులకు క్రీడాదుస్తులు వితరణ

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని వెల్లటూరు రోడ్డు, గుడ్ షెఫర్డ్ స్కూల్ ఆవరణలో డాక్టర్ ఇన్నారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు క్రీడా దుస్తులు శుక్రవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు జిల్లా సాఫ్ట్‌బాల్ స్టేట్ టోర్నమెంటు నేటి నుంచి మూడు రోజులపాటు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడలుంటాయన్నారు. దానికి అంతా సిద్ధం చేశామని, అలాగే క్రీడకు కావాల్సిన సదుపాయాలు స్కూల్లో శిక్షణ యాజమాన్యం క్రీడాకారులకు ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 13 జిల్లాల నుండి పురుషులు 13 జిల్లాల నుండి మహిళా జట్లు మొత్తం 26 జట్లు వచ్చి పాల్గొంటాయని పేర్కొన్నారు. పోటీలకు సంబంధించి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి చిరంజీవి సురేష్ రాధాకష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుండె ప్రమాద చికిత్సపై అవగాహన

ప్రజాశక్తి - పిడుగురాళ్ల

గుండెకి సంబంధించిన స్ట్రోక్ వచ్చినప్పుడు ఎలాంటి ప్రథమ చికిత్స అందించాలి అనే అంశంపై కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పిడుగురాళ్ల లెనిన్ నగర్‌లో ఉన్నటువంటి క్రాక్ స్కూల్లో చైల్డ్ రైట్స్ అడ్వాన్స్ సెంటర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి పిడుగురాళ్ల పిఎహెసి నుండి మార్కెట్ యార్డ్ పిఎహెసి పరిధిలో నుండి డాక్టర్ నాగార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు , ఎయిడ్స్ గురించి స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.లత,షేక్ రహీమ్,ఉపాధ్యాయులు దయామని,సునీత,ఆర్. అనిత పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుపరుస్తాం

కమిషనర్ గోవిందరావు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

'పారిశుధ్యం మెరుగు పడేదెప్పుడో' అనే ప్రజాశక్తి వార్తకు స్పందించి చిలకలూరిపేట కమిషనర్ సిహెచ్ గోవిందరావు శుక్రవారం నాడు మాట్లాడారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మురుగునీటి పారుదల, పారిశుధ్యం, కాలువలలో చెత్తాచెదారం తీస్తున్నారని, సిబ్బంది నిరంతరం పని చేస్తున్నారని తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని జాలపాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి స్వచ్ఛ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ ప్రభాకర్ హాజరై మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు బాలస్వామి మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే తాజా ఆహారం, తగినంత స్వచ్ఛమైన నీరు తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గోనుగుంట్ల సీతమ్మ, బాలస్వామి, వివో ఏ ఆశ వర్కర్ వెలంగిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒరిజినల్ టిసి పోయినది

పల్నాడు జిల్లా, నరసరావుపేట పట్టణం, మొహిద్దిన్ నగర్, R/D No: 13-2-17 షేక్ ఫయాజ్ S/o రబ్బాని అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా 2023లో నరసరావుపేట కొత్త రఘురామయ్య కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశాను. R.No 2306314493, TC No:1657, Admission No:4863/2020-2022 నెం. గల టిసి జిరాక్స్ తీయించుకునేందుకు ఇంటి వద్ద నుండి అరండల్ పేట వెళుతుండగా మార్గం మధ్యలో ఒరిజినల్ టిసి ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల 63053 62460 నెం. నందు సంప్రదించగలరు.

మహారాజశ్రీ తెనాలి అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి.నెం.38/2021

బిట్వీన్:
అదెపు స్వాతి ...పిటిషినర్
మరియు
గుంటూరు సుధారాణి మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

టు:
19th Respondent: Shaik Irshad W/o Subhani, Hindi Prem Mandal Road, Nazerpet, Tenali, Guntur District.
23rd Respondent: Patnala Jayalakshmi W/o Nageswara Rao, R/o Door No.18-8-9, Islampet, Tenali, Guntur District.
24th Respondent: Sunkara Nagalakshmi W/o Nani, R/o Door No.18-8-9, Islampet, Tenali, Guntur District.

పై నెంబరు పిటిషన్‌లో మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు పై పిటిషన్‌లో నోటీసులు జారీ చేసిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ పిటిషన్‌ను ది.23-08-2024 వ తేదికి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరుపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యొదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా:23-08-2024

వెలినేని రాఘవయ్య,
అనంతగిరి నాగవిజయకుమార్,
పిటిషనర్ తరుపు అడ్వకేట్స్,
తెనాలి, గుంటూరు జిల్లా.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) నర్సరావుపేట వారి కోర్టులో
O.S.No.75/2021

Between:-
Jaladi Annapurna ...వాది
V/s
Gunda Maha Lakshmi Devi and others ...ప్రతివాదులు

To,
Defendent No.3:-
Giriraju Appalaraju S/o Chinni Raju R/o. D.No.21-297, Marellavari Street, Opp.Dr.Kolla Ramarao Hospital, Chilakaluripet Town.

పై నంబరు దావాలో మీకు పలుమార్లు దావా సమన్లు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తమై ఉత్తర్వులు జారి చేసియున్నారు. ది.28-08-2024 వ తేది ఉదయం 10-30 గ.లకు మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా కాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ యందు పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయటమైనది

కోర్టువారి అనుమతితో
వాయిదా:28-08-2024

ఇట్లు
M.HARISH KUMAR,
Advocate,
D/44, NSP Colony,
Narasaraopet, Cell:9000727483.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) నర్సరావుపేట వారి కోర్టులో
I.A.No. 637/2021 in O.S.No.75/2021

Between:-
Jaladi Annapurna ...పిటీషనర్/వాది
V/s
Gunda Maha Lakshmi Devi and others ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To,
Respondent/Defendent No.3:-
Giriraju Appalaraju S/o Chinni Raju R/o. D.No.21-297, Marellavari Street, Opp.Dr.Kolla Ramarao Hospital, Chilakaluripet Town.

పై నంబరు దావాలో మీకు పలుమార్లు నోటీసులు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తమై ఉత్తర్వులు జారి చేసియున్నారు. ది.28-08-2024 వ తేది ఉదయం 10-30 గ.లకు మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా కాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ యందు పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయటమైనది

కోర్టువారి అనుమతితో
వాయిదా:28-08-2024

ఇట్లు
M.HARISH KUMAR,
Advocate,
D/44, NSP Colony,
Narasaraopet, Cell:9000727483.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) నర్సరావుపేట వారి కోర్టులో
I.A.No. 638/2021 in O.S.No.75/2021

Between:-
Jaladi Annapurna ...పిటీషనర్/వాది
V/s
Gunda Maha Lakshmi Devi and others ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To,
Respondent/Defendent No.3:-
Giriraju Appalaraju S/o Chinni Raju R/o. D.No.21-297, Marellavari Street, Opp.Dr.Kolla Ramarao Hospital, Chilakaluripet Town.

పై నంబరు దావాలో మీకు పలుమార్లు నోటీసులు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తమై ఉత్తర్వులు జారి చేసియున్నారు. ది.28-08-2024 వ తేది ఉదయం 10-30 గ.లకు మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా కాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ యందు పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయటమైనది

కోర్టువారి అనుమతితో
వాయిదా:28-08-2024

ఇట్లు
M.HARISH KUMAR,
Advocate,
D/44, NSP Colony,
Narasaraopet, Cell:9000727483.

ప్రిన్సిపాల్ సహా ఆరుగురి సస్పెన్షన్

కారంపూడి మోడల్ స్కూల్లో కీచకోపాధ్యాయుని తీరుపై అధికారులు సీరియస్

ప్రజాశక్తి కారంపూడి

స్థానిక మోడల్ స్కూల్‌లో విద్యార్థినుల పట్ల ఉపాధ్యాయుడు బోరుగడ్డ రవికుమార్ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడనే ఫిర్యాదుపై విచారణ చేపట్టిన ఎంఇఒ నివేదికను జిల్లా అధికారులకు సమర్పించారు. దీనిపై ఆర్‌జెడి రామలింగారెడ్డి, పల్నాడు జిల్లా డిఇఒ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఇఒ ఏసుబాబు పాఠశాలకు శుక్రవారం సందర్శించి విచారణ చేపట్టారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపాల్ కె.నయోమి, వైస్ ప్రిన్సిపాల్ శుభశ్రీ, కిచక ఉపాధ్యాయుడు బోరుగడ్డ రవికుమార్, జూనియర్ అసిస్టెంట్ ఖాజావలి, హాస్టల్ వార్డెన్ నాగలక్ష్మి, నైట్ వాచ్‌మెన్ కె.రత్నకుమారిని సస్పెండ్ చేస్తూ ఆదేశాలిచ్చారు.

చెరువు భూమి ఆక్రమణకు యత్నం

ప్రజాశక్తి - నకరికల్లు

మండల కేంద్రమైన నకరికల్లులో తాగునీటి చెరువు 250 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. కట్ట కింద ఉన్న సుమారు మూడు ఎకరాల ఖాళీ స్థలాన్ని గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రయించి పొక్లెయిన్‌తో బాగు చేయిస్తున్నాడు. చెరువు నకరికల్లులో ఉన్నా వీలీనం కారణంగా నిర్వహణ మాత్రం నరసరావుపేట మున్సిపాల్టీ చూస్తోంది. గత ప్రభుత్వం హయాంలో చెరువు కింద ఖాళీ స్థలాన్ని ఇదే వ్యక్తి బాగు చేయిస్తుండగా మున్సిపాలిటీ అధికారులు, అప్పటి నరసరావుపేట ఎమ్మెల్యేకు తెలిసి ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. ఖాళీ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేయించి.. ఈ స్థలాన్ని ఎవరైనా ఆక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బోర్డులు ఏర్పాటు చేయించారు. చెరువు పక్కనేలక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఉండడంతో ఆలయానికి వచ్చే సందర్శకులు కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి ఖాళీ స్థలంలో పార్క్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అయితే తాజాగా మళ్లీ ఆక్రమణలకు ప్రయత్నాలు జరగడంపై అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

పేస్కేల్, ఇతర సమస్యల పరిష్కారం కోసం వి‌ఆర్‌ఎల ధర్నా

ప్రజాశక్తి-ముప్పాళ్ల

తమకు పే స్కేల్ అమలు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని విఆర్‌ఎలు కోరారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన చేపట్టారు. విఆర్‌ఎల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ మాట్లాడుతూ అర్హతున్న విఆర్‌ఎలకు విఆర్‌ఓలుగా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. నామినీలుగా పనిచేస్తున్న వారిని విఆర్‌ఎలుగా గుర్తించాలని, విఆర్‌ఎలకు అదనంగా వేస్తున్న అటెండర్, నైట్ వాచ్‌మెన్ డ్యూటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న అటెండర్, నైట్‌వాచ్ మెన్ పోస్టులను విఆర్‌ఎలతో భర్తీ చేయాలన్నారు. ఈ మేరకు తహశీల్దార్ భవానీశంకర్ వినతిపత్రం అందజేశారు. సంఘం మండల అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి బుడే, కోశాధికారి సరిత, మాబు సుభాని, శివపార్వతి, గాలయ్య, నాగరాజు, రవికుమార్, కాసింబీ, కృపారావు, తిరుపతయ్య, అన్నయ్య, సుభాని, బుజ్జి, మరియదాసు, మహంకాళయ్య, వలి పాల్గొన్నారు.

కార్పొరేట్లకు దోచి పెడుతూ ప్రజలపై భారాలు..

పల్నాడు జిల్లా వ్యాప్తంగా క్విట్ కార్పొరేట్ నిరసనలు, పలుచోట్ల ప్రదర్శనలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా విలేకర్లు

పల్నాడు జిల్లా వ్యాప్తంగా రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం క్విట్ కార్పొరేట్ నిరసనలు చేపట్టారు. దేశానికి స్వాతంత్ర్యం కోసం జరిగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ పలుచోట్ల కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ఎదుట నిరసనలతోపాటు ప్రదర్శనలు చేశారు. ఇందులో భాగంగా **మాచర్ల** పట్టణంలోని పోస్టాఫీసు ఎదుట మున్సిపల్ కార్మికులతో కలిసి నిరసనలో సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్, బి.మహేష్ మాట్లాడారు. బ్రిటిష్ వారు భారతదేశ సంపదను కొల్లగొడుతున్నారని భారతదేశ ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తే స్వాతంత్రం వచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్లకు పాలకులు దోచిపెడుతున్నారని, కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని, వ్యవసాయాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారని విమర్శించారు. **చిలకలూరిపేట**లోని ఎన్‌ఆర్‌టి సెంటర్‌లో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద సిఐటియు, ఎఐటియుసి, ఎఐకెఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమానికి పల్నాడు జిల్లా రైతుసంఘం అధ్యక్షులు టి.బాబూరావు అధ్యక్షత వహించారు. కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, నల్లమడ రైతుసంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు, సిఐటియు మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు, వివిధ సంఘాల నాయకులు పి.రామారావు, టి.ప్రతాప్‌రెడ్డి, కోటానాయక్, ఎస్.లూథర్, జె.రాజశేఖర్, పి.భారతి, జి.సావిత్రి, దుర్గాభాయ్, సిహెచ్.నాగేశ్వరరావు పాల్గొన్నారు. మండల కేంద్రమైన **యడ్లపాడు**లోని జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.రాధాకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య మాట్లాడారు. నాయకులు కె.రామారావు, శ్రీనివాసరెడ్డి, పి.సుబ్బారావు, జె.శంకరరావు, టి.కోటేశ్వరరావు, పి.వెంకటేశ్వర్లు, సీతారామయ్య పాల్గొన్నారు. **సత్తెనపల్లి**లోని బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం వద్ద నిరసనకు సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్ అధ్యక్షత వహించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య మాట్లాడుతూ బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చాక కార్పొరేట్లకు గతంలో ఉన్న 30 శాతం పన్నును 20 శాతానికి తగ్గించారని, మరోవైపు సామాన్యులపై భారాలను మరింతగా మోపారని అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తున్న కార్పొరేట్ రంగాన్ని నియంత్రించడం కోసం అన్ని రంగాల ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నాయకులు జి.మల్లేశ్వరి, జి.రజని, ఎం.నరసింహారావు, ఎ.వెంకటనారాయణ, టి.రాము, కె.జగన్, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు. **ముప్పాళ్ల**లోని తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు, ఎఐకెఎస్, ప్రజా సంఘాలు నిరసన తెలిపాయి. రైతుసంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ మాట్లాడారు. ఎం.వెంకటరెడ్డి, జి.జాలయ్య, టి.అమరలింగేశ్వరరావు, పి.సైదాఖాన్, కె.ప్రభాకర్, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు. **నూజెండ్లలో** నిరసన తెలపగా నాయకులు వై.సత్యనారాయణ, జి.సీతారామయ్య, రైతులు పాల్గొన్నారు. **వినుకొండ**లో ఆర్‌టిసి, పోస్టల్ కార్యాలయాల ఎదుట సిఐటియు, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి మాట్లాడారు. ముని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. శివస్తూపం సెంటర్లో ఎఐకెఎస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు మాట్లాడారు. కె.వెంకటేశ్వర్లు, భాస్కర్, దుర్గాప్రసాద్, ఎం.ప్రసాద్, లింగాచారి, గోపి పాల్గొన్నారు. **అమరావతి**లో పోస్ట్ ఆఫీస్ వద్ద రైతు, కార్మికులు సంఘాలు నిరసన వ్యక్తం చేశాయి. సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడారు. ఎస్‌కె.రఫీ మోహిద్దీన్‌వలి, ఎన్.రాజు, నాగుల మీరా, మురారి, ఎం.నవీన్ పాల్గొన్నారు. **క్రోసూరు** పోస్ట్‌ఆఫీస్ వద్ద నిరసనలో వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు మాట్లాడారు. ఎ.ఆంజనేయులు, ఆర్.వెంకటేశ్వర్లు, వి.వెంకటేశ్వర్లు, టి.హనుమంతరావు, షేక్ ముస్తఫా, జి.చిన్నప్ప, సిహెచ్.యేసయ్య, డి.చినగోపి పాల్గొన్నారు. **పిడుగురాళ్ల** పట్టణంలోని ఎస్‌బిఐ బ్రాంచ్ ఎదుట నిరసన చేపట్టారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు, రైతు కూలి సంఘం జిల్లా నాయకులు ఎన్.రాంబాబు మాట్లాడారు. బి.వెంకటేశ్వర్లు, డి.భూలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, ఎం.జయరాజు, వై.శ్రీనివాసరావు, ఎ.శ్రీను, రమేష్, కె.చెన్నయ్య, కృష్ణ, పుల్లారావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

నిరాడంబరుడు, ఆదర్శనీయుడు బుద్ధదేవ్ భట్టాచార్య

ప్రజాశక్తి - సత్తెనపల్లి

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి సిపిఎం నేత బుద్ధదేవ్ భట్టాచార్య నిడారంబర జీవితాన్ని ఆదర్శనీయంగా గడిపారని సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య అన్నారు. స్థానిక పుతుంబాక వెంకటపతి భవన్లో బుద్ధదేవ్ భట్టాచార్య సంతాప సభ ఆ పార్టీ మండల కార్యదర్శి పి.మహేష్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. బుద్ధదేవ్ చిత్రపటానికి పూలమాలలసి నివాళులర్పించారు. అనంతరం చలమయ్య మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ సిఎంగా బుద్ధదేవ్ బట్టాచార్య సమర్ధవంతంగా పని చేశారని చెప్పారు. తొలుత ఆయన ఉపాధ్యాయునిగా పని చేశారని, ఆ కాలంలో ఆయన నివాసం ఉన్న ఇంట్లోనే సిఎం అయిన తర్వాత కూడా ఉన్నారని చెప్పారు. ఐదు దశాబ్దాల పాటు రాజకీయాల్లో కొనసాగి 18 ఏళ్ల మంత్రిగా, 11 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్నా ఆయనకు సొంత ఇల్లు, కారు లేదని చెప్పారు. బుద్ధదేవ్ భట్టాచార్య మంత్రిగా, సీఎంగా ఉన్నప్పుడు కూడా ఆయన కుటుంబ సభ్యులు ప్రజారవాణాలో మాత్రమే ప్రయాణించేవారని అన్నారు. ఆయన నిరాడంబరతను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు జి.మల్లేశ్వరి, ఎం.నరసింహారావు, బి.రామారావు, సిహెచ్.లక్ష్మీనారాయణ, జి. రజిని, అమూల్య, సుసులోవ్, వెంకటనారాయణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

ప్రజాసేవకే పరితపించిన మహోన్నత వ్యక్తి బుద్ధదేవ్ భట్టాచార్య అని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు అన్నారు. స్థానిక ఆమంచి విజ్ఞాన కేంద్రంలో బుద్ధదేవ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బెంగాల్‌ను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి బుద్ధదేవ్ భట్టాచార్య పరితపించారని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి టి.హనుమంతరావు, గ్రామ కార్యదర్శి సిహెచ్.యేసయ్య, షేక్ ముస్తఫా, ఐ.గోపాలకృష్ణ, కె.అనూష పాల్గొన్నారు.

క్విట్ కార్పొరేట్

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక,కర్షకుల నిరసన

ప్రజాశక్తి - పెదకాకాని

దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వ్యవసాయ రంగాన్ని పారిశ్రామిక రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే కేంద్ర ప్రభుత్వ చర్యలను త్రిప్పికొట్టాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు పాశం రామారావు పిలుపిచ్చారు. శుక్రవారం దేశ వ్యాపితంగా వివిధ రైతు, కార్మిక, వ్యకాస ఆధ్వర్యంలో జరిగిన క్విట్ కార్పొరేట్ కార్యక్రమం పెదకకాకానిలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమానికి సిఐటియు, ఎఐటియుసి జిల్లా నాయకులు ఎన్ శివాజి, సత్యన్నారాయణ అధ్యక్షత వహించారు. పాశం రామారావు మాట్లాడుతు భారత వ్యవసాయారంగాన్ని అంబాని, అదాని రిలయన్స్ సంస్థలకు కట్టబెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం నూతన వ్యవసాయ చట్టం తెచ్చిందన్నారు. దేశవ్యాపితంగా వివిధ సంస్థల ఆధ్వర్యంలో దీర్ఘకాలంగా జరిగిన పోరాటాల ఫలితంగా కేంద్ర స్రపభుత్వం తాత్కాలికగా చట్టాలను వెనక్కు తీసుకున్న దని మరలావాటిని అమలు చజరిపే ప్రమాదముందన్నారు. కార్యక్రమంలో నాయకలు వి సాంబశివరావు, శివయ్య, ఎ నాగేశ్వరరావు, డేవిడ్ రాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : తెనాలిలో సిఐటియు, ఎపి రైతు సంఘం ఆధ్యర్యంలో నిరశన కార్యక్రమం నిర్వహించారు. తెనాలి మున్సిపల్ కార్యాలయం నుండి బోస్ రోడ్డు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాబు ప్రసాద్, రైతు సంఘం నాయకులు శివసాంబిరెడ్డి, షేక్ హుస్సేన్ వలి, యలమందయ్య, ఎం సాంబశివ రావు, జి వెంకట సుబ్బయ్య, ఎన్ రాజ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి :చారిత్రాత్మకమైన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో యువకులు గంజాయి వద్దు.. మద్యం వద్దు అని నినదించాల్సిన అవసరం ఉందని విద్యార్థులు, ఐద్వా నాయకులు పెద్దఎత్తున నినదించారు. శుక్రవారం తాడేపల్లి సుందరయ్యనగర్‌లో ప్రగతి బాల విద్యాలయం విద్యార్థులు ఆ పాఠశాల నుంచి మణిపాల్ ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి బాల విద్యాలయం కరస్పాండెంట్ ఎస్.గిరిజ, ఐద్వా నాయకురాలు కె.ఉషారాణి మాట్లాడుతూ మత్తు పదార్థాలు యువతను చిత్తు చేస్తు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి :క్విట్ ఇండియా డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలోని మార్కెట్ సెంటర్‌లో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది.నిరసనలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్ చంగయ్య మాట్లాడుతు కార్మికులు సంఘటితంగా ఉండి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వివి జవహర్లాల్ పి బాలకృష్ణ, ఎం బాలాజీ, కే ఏడుకొండలు, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర :కొల్లిపర మండలం వల్లభాపురం గ్రామంలో ఎపి రైతు సంఘం నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ములకా శివసాంబిరెడ్డి, ధర్మయ్య, వీరయ్య ,సంసోను అర్జునమ్మ రైతు కూలీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం : మండల కేంద్రంలో విజ్ఞానపురములోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, సిఐటియు నాయకులు అబ్రహం, సతీష్, మరియ దాస్, ఆనోక్, ఓర్సు బాలయ్య, సుజాత, రామారావు, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ : తాడికొండ పోస్ట్ ఆఫీస్ వద్ద రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, కనగాల పూర్ణ చంద్రరావు బానావత్ భద్రయ్య, జోషి, ముప్పాళ్ళ శివ శంకర్ రావు, రామినేని నరసింహారావు తదితరులు నిరసన తెలిపారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్ : పెదనందిపాడులో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, నాయకులు కొత్త వెంకటశివరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : దుగ్గిరాలలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద వివిధ ప్రజా సఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వ్యకాస నాయ కులు జెట్టి బాలరాజు, జి శ్రీనివాసరావు వై బ్రహ్మేశ్వర రావు సిహెచ్ పోతురాజు సిహెచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో

తాడికొండలో

పెదకాకాని నిరసనలో మాట్లాడుతున్న పాశం రామారావు

మంగళగిరిలో

పెదనందిపాడులో

ఫిరంగిపురంలో

తెనాలిలో

కొల్లిపరలో

తాడేపల్లిలో

నిరసన తెలియజేస్తున్న విఆర్‌ఎలు

విఆర్‌ఎలకు రాత్రివేళ డ్యూటీలు నిలిపివేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల పరిష్కరించాలని, నిబంధనలకు విరుద్ధంగా వీఆర్‌ఏలకు విధిస్తున్న రాత్రి డ్యూటీలను నిలిపివేయాలని తదితర డిమాండ్లపై ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు మాట్లాడుతూ తెలంగాణ మాదిరి పేస్కేల్ అమలు చేయాలని, అర్హులైన వీఆర్‌ఏలకు వీఆర్వోలుగా ప్రమోషన్లు కల్పించాలని, నామినిలుగా ఉన్న వారిని వీఆర్‌ఏలుగా గుర్తించాలని, ఖాళీగా ఉన్న నైట్ వాచ్మేన్, అటెండర్ పోస్టులను వీఆర్‌ఏలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమాజంలో అట్టడుగు వర్గాలుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అత్యధిక మంది విఆర్‌ఎలుగా పనిచేస్తున్నారని, వీరికి అతి తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టిచాకిరి చేయిస్తున్నారని విమర్శించారు. గత ఐదున్నర ఏళ్లకాలంలో వీఆర్‌ఏల జీతాలు పెంచక పోవటం వల్ల, పెరిగిన ధరలతో ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. దీనికి తోడు వీఆర్‌ఏల సర్వీస్ రూల్స్‌కు భిన్నంగా రాత్రిపూట డ్యూటీలు వేస్తున్నారని, తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన అన్నారు. సిఐటియు నగర కార్యదర్శి కట్లగుంట శ్రీనివాసరావు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.నాగులమీరా, రవీంద్ర, కరీమున్నీసా, ఆదం షఫీ, సురేష్, మహేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిఆర్‌ఓకు వినతిపత్రం అందజేశారు.

నేడు చేబ్రోలులో లగడపాటి కృష్ణస్వరూప్

యుటిఎఫ్ మీటింగ్ హాలు ప్రారంభం

ప్రజాశక్తి - చేబ్రోలు

చేబ్రోలులో నూతనంగా నిర్మించిన లగడపాటి కృష్ణ స్వరూప్ యుటిఎఫ్ మీటింగ్ హాలు ప్రారంభ కార్యక్రమాన్ని శనివారం నిర్వహిస్తున్నామని యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై రమేష్‌బాబు, డి నాగేశ్వరరావు శుక్రవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా చేబ్రోలు ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యాలయంలో ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికలను కమిటీ నాయకులు ఆవిష్కరించారు. ప్రారంభోత్సవానికి మండలంలోని అందరు ఉపాధ్యాయులు, వివిధ మండలాల యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు విద్యారంగ శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం కళాధర్, బి.ఆదిలక్ష్మి జిల్లా కార్యదర్శి జి. వెంకటేశ్వరరావు, దీప్తి పబ్లికేషన్స్ అధినేత అడ్డాల ఆంజనేయులు, లగడిసాటి కృష్ణప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొంటారని కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రజానేత బుద్ధదేవ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - తాడేపల్లి

ముఖ్యమంత్రి గానూ, అనేక బాధ్యతల్లో పనిచేయడంలో నూ ఎంతో నిబద్ధతను కనబరిచిన వ్యక్తి బుద్ధదేవ్ అని ప్రజాశక్తి బుక్ హౌస్ ఎడిటర్ ఎస్. వెంకట్రావు కొనియాడారు. శుక్రవారం సుందరయ్య నగర్ లీలా సుందరయ్య కళా వేదిక వద్ద బుద్ధదేవ్ సంస్మరణ సభ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కొట్టే కరుణాకర్ అధ్యక్షతన జరిగింది. తొలుత బుద్ధదేవ్ చిత్రపటానికి నాయకులు ఆకురాతి జగన్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎస్ వెంకట్రావు మాట్లాడుతు నిరాడంబరతకు నిలువెత్తు రూపం అని అన్నారు. దేశంలో నెలకొన్న మతతత్వ, కార్పొరేటికరణ ,కాషాయీకరణ వంటి పరిస్థితులను వివరించి వాటికి భిన్నమైన సమాజానికి కృషి చేయడమే బుద్ధదేవ్‌కి నివాళి అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గిరిజ , పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

సిపిఎం విరాళాల సేకరణ

ప్రజాశక్తి-తాడేపల్లి : ఇటీవల కేరళలో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వయనాడ్ బాధితులకు రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉండవల్లి సెంటర్‌లో విరాళాలు సేకరించారు. విరాళాలకు ప్రజల నుంచి మంచి స్పందన వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు, నాయకులు డి.వెంకటరెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి, డివి భాస్కరరెడ్డి, వేముల దుర్గారావు, కె.కరుణాకరరావు, పి.కృష్ణ, ఎన్.దుర్గారావు, పిఎన్ఎం నాయకులు ఆర్‌వి రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ గురుకులాన్ని పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు శివారులోని అడవితక్కెళ్లపాడు ఎస్టీ గురుకుల పాఠశాలను శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ మధ్యలో వర్షపు నీరు నిలబడి, ఏపుగా పెరిగిన గడ్డిని చూసి నీరు నిలబడకుండా లెవలింగ్ పనులు చేపట్టేందుకు అవసరమైన ఎస్టిమేషన్‌ను సమర్పించాలని జీయంసీ పర్యవేక్షక ఇంజనీర్ శ్యామ్‌సుందర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ పాఠశాలలో గతంలో 320 మంది విద్యార్థులు ఉండగా, ప్రస్తుతం 77 మంది విద్యార్థులు మాత్రమే వున్నారని ప్రిన్సిపల్ బాబ్లా నాయక్ కలెక్టర్‌కు వివరించారు. కనీసం 150 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలలో చేరేటట్లు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వంట గది , డైనింగ్ హాల్‌ను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. అప్పటికే వండిన రాత్రి భోజనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం పిల్లలకు ఆహారాన్ని శుచి, రుచికరంగా అందివ్వాలన్నారు. విద్యార్థుల చదువు పట్ల ఉపాధ్యాయుల నిర్లిప్తత సరికాదని, వారికి అన్ని సబ్జెక్టులలో మంచి తర్ఫీదును అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై వుందన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ పి.శ్రీకర్ , జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి శిరీష, గుంటూరు తూర్పు మండల తహశీల్దార్ ఫణీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరిపేట రూరల్ ఎస్ఐగా అనిల్‌కుమార్

ప్రజాశక్తి - చిలకలూరిపేట

సాధారణ బదిలీలో భాగంగా పల్నాడు జిల్లాలో స్పెషల్ బ్రాంచ్ నుంచి చిలకలూరిపేట రూరల్ ఎస్ఐగా జి.అనిల్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

'పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో నెలకొంటుందని తెలుగు యువత రాష్ట్ర నాయకులు వడ్లమూడి కిషోర్ అన్నారు. రొంపిచర్ల మండలంలో కర్లకుంట గ్రామంలో శుక్రవారం పారిశుధ్య మెరుగుదల పనులను కిషోర్ ప్రారంభించారు. గ్రామంలోని వీధులను శుభ్రం చేయడంతో పాటు మురుగు కాల్వలలో పూడిక తీత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముందని ఈ నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామస్థులు వ్యక్తిగత పరిశుభ్రత తోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

13న మండల స్థాయి వ్యాసరచన పోటీలు..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండల కేంద్రం రొంపిచర్ల బిసి కాలనీలో గల భగత్ సింగ్ భవన్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 13న మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు భగత్ సింగ్ భవన్ నిర్వహణ కమిటీ ముఖ్య కార్యదర్శి ఎస్.రామకష్ణంరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు 'దుర్వ్యసనాలు-దేశ ప్రగతిపై వాటి ప్రభావాలు' అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.2వేలు, ద్వితీయ బహుమతిగా రూ.1 వెయ్యి, తతీయ బహుమతిగా రూ.500లను స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఆయా పాఠశాలలకు వద్దకు వచ్చి విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. ఆసక్తి గల విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 8985108146 నెం.నందు సంప్రదించాలన్నారు.

సికింద్రాబాద్ ప్యాసింజర్‌కు హాల్టు కల్పించాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

రేపల్లె నుండి సికింద్రాబాద్ వెళ్లే ప్యాసింజర్ రైలుకు పెదకూరపాడులో హల్ట్ కల్పించాలని అరసం రాష్ట్ర కార్యదర్శి కె శరచ్చంద్ర జ్యోతిశ్రీ, జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి దర్శి శేషారావు కోరుతూ సంతకాల సేకరణ చేపట్టారు. శుక్రవారం వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెదకూరపాడులో ఉద్యమంలా సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు, కడియాల శ్రీనివాసరావు, జెన్నిపాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్ తనిఖీ

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడులోని ఎనిమిదో అంగన్వాడి సెంటర్లో మండల ప్రత్యేక అధికారి ధనలక్ష్మి శుక్రవారం తనిఖీ చేశారు. ఆ సెంటర్లోని రికార్డులను పరిశీలించారు. ఆ స్కూల్లోని చిన్నారులను పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల తూకాలను తనిఖీ చేశారు. అనంతరం కోడిగుడ్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మున్ని, అంగన్వాడీ టీచర్ నాగ, స్రవంతి పాల్గొన్నారు.

భూఅక్రమార్కుల నుండి ప్రజారక్షణే లక్ష్యం

సమీక్షలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

ప్రజాశక్తి..చిలకలూరిపేట

రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్లుగా అంతు లేకుండా సాగిపోతున్న భూఆక్రమణలు పెద్దఎత్తున సాగుతున్న అడ్డగో లు రిజిస్ట్రేషన్లను ఆపి ప్రజలు నష్టపోకుండా చూడాలన్నదే ప్రభుత్వం ఉద్దేశ్యమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం అన్నారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్, శానిటరి, పట్టణ ప్రణాళికా, ఇంజనీరింగ్ ఇతర శాఖల అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గం 22ఏ జాబితాలోని భూముల రిజిస్ట్రేషన్లను నిలుపుదల చేశామన్నారు. అక్రమ లే అవుట్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇది గిట్టని వైసిపి నాయకులు వారి హయాంలో నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు వేసిన వాళ్లు, అడ్డగోలుగా భూ లావాదేవీలు నిర్వహించిన వారు ప్రభుత్వంపై బురదజల్లుతున్నారన్నారు. అయినా చర్యలపై వెనకడుగు వేసేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని పరిస్థితి చిలకలూరిపేటలోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై పట్టణ పరిధిలో ఎక్కడా అనధికార లేఅవుట్లు ఉండటానికి వీల్లేదని హెచ్చరించారు. వ్యవసాయ భూమి 12 సెంట్లపైనే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటే చిలకలూరిపేటలో 2, 3 సెంట్లు కూడా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారికంగా ఎన్ని లేఅవుట్లు పెట్టుకున్నా అభ్యంతరం లేదన్నారు. ఎకరమైనా, 2 ఎకరాలైనా అధికారి కంగా ఉండాలని, వాటికి రహదారుల వంటి సౌకర్యాలు ఉండాలన్నారు. అలానే సచివాలయాల పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి వాటన్నింటినీ కమిషనర్ తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత సచివాలయ ఉద్యోగులపై ఉందన్నారు. అందుకనే నెలలో 4-5 సచివాలయాలను సందర్శిస్తాన ని, అక్కడికి స్థానిక ప్రజలను పిలిచి అక్కడ సమస్యలు ఏం ఉన్నాయి, వాటిని పరిష్కారం చేయాల్సిన బాధ్యత స్థానిక సచివాలయ సిబ్బందిపైనే ఉంటుందన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం తాగునీటి సమస్య రానివ్వ బోమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఎలా ఉన్నతాధికారులు అధికారులు కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినికి కలెక్టర్ అభినందనలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం ఎత్తిపోతలలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని ఏ.లావణ్య ఈ ఏడాది పదవ తరగతిలో 536 మార్కులు సాధించి పల్నాడు జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో రెండవ స్థానంలో నిలిచింది. శుక్రవారం నర్సారావుపేటలో జిల్లా కలెక్టర్ అరుణ్ కుమార్ విద్యార్థిని లావణ్యను అభినందించి, మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జి.దుర్గా భవాని మాట్లాడుతూ ఎత్తిపోతల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో ఉత్తమ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు.

విడతలవారీగా సమస్యల పరిష్కారం : కలెక్టర్ పి.అరుణ్

ప్రజాశక్తి - వినుకొండ

జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు శుక్రవారం మధ్యాహ్నం బొల్లాపల్లి మండలం సీతారాంపురం తండాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తండా వాసులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తండావాసులు మాట్లాడుతూ ముఖ్యంగా డ్రైనేజీ, మంచినీళ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు అవసరాన్ని వివరించారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ విడతలవారీగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం బొల్లాపల్లి మండలం వెల్లటూరులో గల గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి లోతేటి వరలక్ష్మి, మండల రెవెన్యూ అధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారస్తులు సేవా దృక్పథంతో పని చేయాలి : ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

ప్రతి వ్యాపారి సేవా దృక్పథంతో పని చేయాలని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక చంద్ర వంక బ్రిడ్జిసమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాసవి ట్రేడర్స్ సాగర్ సిమెంట్ దుకాణాన్ని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన సిమెంటును అమ్మకాలు చేయాలన్నారు. నాణ్యమైన సిమెంట్ వాడటం వల్ల గహాలు ఎక్కువకాలం మరమ్మతులకు గురికాకుండా ఉంటాయని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ను దుకాణ యజమాని బచ్చు శ్రీనివాసరావు పూలమాలలు దుశ్శాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దుకాణ యజమాని బచ్చు శ్రీనివాసరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కూని శెట్టి వెంకటేశ్వర్లు, కోలా నరసింహారెడ్డి, సురే ఎలమంద, బంగ లింగయ్య, కజ్యం సైదయ్య, సాగర్, కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-మాచర్ల రూరల్

మాచర్ల పట్టణంలోని శ్రీకాసుబ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి భవిష్యత్తు కోసం కష్టపడి చదువుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ప్రైవేటు కళాశాల విద్యార్థులతో ధీటుగా పోటీ పడుతున్నారన్నారు. ఎస్‌కెబిఆర్ కళాశాలలకు అవసరమైనటువంటి సదుపాయాలను ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేశారు. జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ బాలయ్య, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకుమారి, అధ్యాపకులు బొల్లయ్య, వెంకటేశ్వర్లు, మల్లికార్జునరావు, కుమారి పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం

ప్రజాశక్తి పెదకూరపాడు

మండలంలోని తాళ్లూరు, పెదకూరపాడు ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీలకు పౌష్టికాహారాన్ని డాక్టర్ ఆదిత్య అందజేశారు. శుక్రవారం మాగులూరి ఫౌండేషన్ అధినేత భానుప్రకాష్ ఆధ్వర్యంలో పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కొండవీటి ప్రసాదు, భాష్యం శివ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

దళిత వర్గాలపై కూటమి దాడులు హేయం

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగాయని నిత్యం దాడులతో కూటమి చెలరేగి పోతుందని వైసిపి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు, చిలుకా జయపాల్ మాజీ మారెట్‌యార్డు ఛైర్మన్ పెండెం బాబురావులు తీవ్ర ఆరోపణలు చేశారు. శుక్రవారం వారు విజయవాడలోని స్వారాజ్ మైదానంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ (స్టాచ్యు ఆఫ్ సోషల్ జస్టిస్) విగ్రహ శిలాఫలకాన్ని ధ్వంసం చేయటం, అప్పటి ముఖ్యమంత్రి జగన్ పేరును తొలిగించటం లాంటి చర్యలను ఖండిస్తూ ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా గుర్తింపు కలిగిన అంబేద్కర్ ఆవిర్భావ శిలాఫలకాన్ని ధ్వంసం చేయటాన్ని దళితులపై దాడిగా మేము అబివర్ణిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిహెచ్ సాంబశివరావు, అచ్యుత శివప్రసాద్, దావులూరి కోటేశ్వరరావు, కపావరం తదితరులు ఉన్నారు.

ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం ఎత్తిపోతల గిరిజన ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు దీనికి ముఖ్య అతిథులుగా తాళ్లపల్లి సర్పంచి పసుపులేటి బ్రహ్మానాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా స్కూలులో పలు సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీరెడ్డి గోపిరెడ్డి, బట్టు సత్యనారాయణ, బాణావతి వెంకటేష్ నాయక్, చింతకాయల ఆంజనేయులు, సంతోష్ కుమార్, పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం వార్డెన్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక విద్యాపీఠంలో అడ్మిషన్లు

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల విద్యాశాఖ కార్యాలయాన్ని, జిల్లాపరిషత్ హైస్కూల్ జగ్గపురంను స్టేట్ కో ఆర్డినేటర్ ఎన్.అక్బర్ ఆలీ, హుస్సేన్ శుక్రవారం సందర్శించారు. పాఠశాల ఉపాధ్యాయులతో సార్వత్రిక విద్యాపీఠం 2024-25 విద్య సంవత్సరంగాను ఈ నెల మూడు నుండి ప్రారంభించారన్నారు. వీలైనంత ఎక్కువ మంది విద్యార్థులను జగ్గపురం కేంద్రంలో చేర్పించాలని సూచించారు.

ప్రజాశక్తి
గుంటూరు
7
శనివారం 10 ఆగస్టు 2024

పిఏసిఎస్‌ల కంప్యూటరైజేషన్ పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీల (పిఏసిఎస్) కంప్యూటరైజేషన్ ప్రక్రియను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి జేసీ ఎ.భార్గవ్‌తేజ్‌తో కలసి పాల్గొన్నారు. పీఏసీఎస్‌ల కంప్యూటరైజన్‌తో పాటు సభ్యుల వివరాలు ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. జిల్లాలో పీఏసీఎస్‌లు నాబార్డు రుణం ద్వారా అందించిన ఆర్థిక సహాయంతో నిర్మించిన మల్టీపర్పస్ గొడన్లలో స్థానిక రైతులు పంట ఉత్పత్తులు నిల్వ చేసుకునేలా వ్యవసాయశాఖ, మార్కెటింగ్ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నూతక్కి పిఏసిఎస్‌కు మంజూరైన వరల్డ్ లార్జెస్ట్ గ్రెయిన్ ప్రాజెక్టు పనులు వెంటనే ప్రారంభించేలా సహకార శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రజలకు అవసరమైన కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ సేవలు అందించేందుకు కామన్ సర్వీస్ సెంటర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారికి సమీపంలో ఉన్న పీఏసీఎస్ స్థలాల్లో పెట్రోలు బంకులు, గ్యాస్‌గోడన్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలన్నారు. జేసీ మాట్లాడుతూ జిల్లాలోని 67 పీఏసీఎస్‌లలో 52 పీఏసీఎస్‌ల కంప్యూటరైజేషన్ పూర్తి అయ్యిందన్నారు. మిగిలినవి త్వరలోనే పూర్తి చేయటం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి వీరాచారి, జిల్లా పంచాయితీ అధికారి శ్రీదేవి, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్ఈ బ్రహ్మయ్య, జీడీసీసీ బ్యాంకు సీఈఓ కృష్ణవేణి పాల్గొన్నారు.

పనివేళల్లో కార్యదర్శులు సచివాలయాల్లో ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

వార్డు సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ, పనివేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ జవాబుదారీ తనంతో ఉండాలని విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని నగర కమిషనర్ (ఎఫ్ఏసి) కె.హరి కృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ సంపత్ నగర్‌లోని 59, 60, 61, 62, 67, 68 వార్డ్ సచివాలయాలను డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్లు తనిఖీ చేసి సచివాలయ కార్యదర్శుల హాజరు సక్రమంగా లేకపోవడం, పనివేళల్లో మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయకుండా వెళ్ళడం గమనించి, ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యదర్శులు స్థానిక సమస్యలు గుర్తించి, వాటి పరిష్కారానికి సచివాలయం పరిధిలోనే చర్యలు తీసుకోవాలని, ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు సచివాలయాల్లో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించాలన్నారు. సచివాలయం పరిధిలో ఇంటి, కుళాయి పన్నులను నూరు శాతం వసూళ్ల చేయడంలో కార్యదర్శులు కృషి

ప్రమోషన్లు, బదిలీల్లో బీసీలకు ప్రాధాన్యమివ్వాలి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

బీసీ ఉద్యోగ సంఘం నూతన కార్యవర్గం శుక్ర వారం వీసి గంగాధరరావు, రెక్టర్ ప్రొఫెసర్ రత్న షీలామణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలంలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధ్భంగా లైబ్రరీ అసిస్టెంట్ పోస్టులలో ప్రొబేషన్ పూర్తి చేసుకున్న టెక్నికల్ అసిస్టెంట్‌లకు అవకాశం ఇవ్వాలని, ఉద్యోగుల పదోన్నతులు, బదిలీల విషయంలో బీసీ కులాల వారికి తగు ప్రాధాన్యత ఇవ్వాలని, పాలక మండలిలో బీసి వర్గానికి చెందిన అధ్యాపకులకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంలో బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు ప్రొఫేసర్ త్రిమూర్తిరావు, అధ్యక్షుడు సిహెచ్. సాంబశివరావు , కార్యదర్శి ఐ. సాయి రామ్ పాల్గొన్నారు.

జ్యూట్ మిల్ కార్మికుల సమస్యలను పరిష్కారిస్తాం

ఎమ్మెల్యే గళ్లా మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పట్టాబిపురం లో ఉన్న జూట్ మిల్లు కార్మికుల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి వారికి అండగా ఉంటానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గళ్ళ మాధవి హామీ ఇచ్చారు. శుక్రవారం జూట్ మిల్లు వద్ద టిఎన్టియుసి ఆధ్వర్యంలో జరుగుతున్న మహాధర్నా కు ఎమ్మెల్యే గళ్ళా మాధవి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా గళ్ళా మాట్లాడుతూ బెంగళూరుకు చెందిన పారిశ్రామికవేత్తలు వివిధ కారణాలతో ఈ జూట్ మిల్లును మూసివేశారని, అనేక సంవత్సరాలుగా వీటిలో కార్మికులుగా పనిచేసిన వారికి యాజమాన్యం నుండి రావలసిన బకాయిలు అనేక ఏళ్లుగా చెల్లించకుండా వారికి అన్యాయం చేస్తుందన్నారు. గతంలో అధికారంలో ఉన్న వైసిపి కూడా వీరిని పట్టించుకోలేదన్నారు. ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో ఈ సమస్యను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి,వారికి అండగా నిలుస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు. టిఎన్‌టియుసి నాయకులు గుంటుపల్లి శేషగిరి రావు, మదమంచి శ్రీను,బండారు వెంకటేశ్వరావు, ప్రభుదాస్, గంటా పెద్దబ్బాయి,యడ్లూరి నిరీక్షణ రావు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-తెనాలి

సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెండవ అదనపు సివిల్ జడ్జి రాజశేఖర్ అన్నారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ శివారు యడ్ల లింగయ్య కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సుతో పాటు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. న్యాయమూర్తి రాజశేఖర్ మాట్లాడుతూ పట్టణంలోని ఆరోగ్యకేంద్రాల ద్వారా వైద్య సేవలు పొందాలన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిబంధనల మేరకు ఉచిత న్యాయసేవలు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. తదుపరి రోగులకు వైద్య బృందం ద్వారా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారిణి డాక్టర్ ఇ.అన్నపూర్ణ, డాక్టర్ దేవికారాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాటా మంతి... సహపంక్తి భోజనం

ఏపిటిడబ్ల్యూఆర్ స్కూల్ ఆకస్మిక తనిఖీ చేసిన జెసి

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక ఆర్ ఆర్ నగర్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ్‌తేజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్, తహశీల్దార్ కెవి గోపాలకృష్ణతో కలిసి పాఠశాలకు వెళ్ళిన ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాల్లో వసతులు, పాఠ్యాంశాల భోధన వంటి అంశాలపై విద్యార్దులతో మాట్లాడారు. అలాగే విద్యార్థులతో కలిసి అధికార బృందం భోజనాన్ని రుచి చూశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బండి విజయ్‌కుమార్ పాఠశాల ఆవరణ వర్షం పడితే జలమయమౌతోందని, ఇటీవల వర్షాలు కురిసిన నపుడు ఎదురైన పరిస్థితుల వీడియోను ఆయన అధికారులకు చూపించారు. ఉపాధ్యాయుల కొరత విషయాన్ని కూడా అధికారులు ముందుంచారు. పాఠశాల భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ అధికారులకు ఇచ్చిన అర్జీ గురించి కూడా ప్రస్తావించారు. స్థల కేటాయింపు విషయాన్ని పరిశీలించాల్సిందిగా సబ్ కలెక్టర్‌ను జెసి ఆదేశించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న జెసి భార్గవ్‌తేజ

నేడు చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో తాడేపల్లి ఆశ్రమం రోడ్డులోని అమరావతి ఐకాన్‌లో శనివారం సాయంత్రం రెండు గంటల నుంచి చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంటిఎంసి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, అమరావతి ఐకాన్ మిత్ర బృందం తరపున వై.బాలకృష్ణ తెలిపారు. శుక్రవారం నాటిని 300 మంది విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. 400 మంది చిత్రలేఖనం పోటీలకు వచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. మూడు విభాగాల్లో నిర్వహిస్తున్న చిత్రలేఖనం పోటీల అనంతరం అమరావతి ఐకాన్‌లో ఇటీవల చిన్నారులు నేర్చుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-తాడేపల్లి

విద్యుత్ లైన్ల మరమ్మతుల సందర్భంగా శనివారం సిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ రోడ్డు, కరకట్ట రోడ్డు ప్రాంతాల్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిఇ సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : తెనాలి పట్టణంలో అలాగే రూరల్ గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎపిసిపిడిసిఎల్ తెనాలి టౌన్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బి అశోక్ కుమార్ తెలిపారు.

బాలల హక్కులపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-తెనాలి రూరల్

రైళ్లలో జరుగుతున్న బాలల అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలని తెనాలి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అహ్మద్ ఖలీల్ అన్నారు. స్థానిక కోగంటి శివయ్య పురపాలక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన రైల్వే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, అలాగే తెనాలి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అద్వర్యంలో బాలల హక్కులు, చైల్డ్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 పై అవగాహన కార్యక్రమంలో అహ్మద్ ఖలీల్, గుంటూరు రైల్వే చైల్డ్ హెల్ప్ లైన్ టీమ్ మెంబర్ వాకా లక్ష్మణ్ నందన్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కె రాజారెడ్డి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ అహ్మద్ ఖలీల్ మాట్లాడుతూ రైళ్లలో ప్రయాణం చేసే ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనుకోని ఇబ్బందులు తలెత్తినప్పుడు రైల్వే హెల్ప్ లైన్ 139 అలాగే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందించాలని చెప్పారు. మాదక ద్రవ్యాలు, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దన్నారు. కార్యక్రమంలో వాకా లక్ష్మణ్ నందన్ ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి , ఎఎస్ఐ లు శివరామ కష్ణయ్య, ఆర్వి శివారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విగ్రహాలపై దాడి సరికాదు : మాణిక్యవర ప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

విజయవాడలో అంబేద్కర్ స్మృతి వనంలో జరిగిన ఘటన సరికాదని మాజీ మంత్రి, టిడిపి నాయకులు డొక్కా మాణిక్య వర ప్రసాద్ పేర్కొన్నారు. గుంటూరులోని అరండల్‌పేటలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలే గాని ధ్వంసాలు చేయడం తగదన్నారు. అరాచక శక్తులు ఏమైనా దీని వెనుక ఉన్నాయేమో ఇంటెలిజెన్స్ దర్యాప్తు చేయాలన్నారు. అంబేద్కర్ విగ్రహం కంటే జగన్ మోహన్ రెడ్డి పేరును హైలైట్ చేసేవిధంగా శిలాఫలకం ఏర్పాటు చేసిన విషయంలో జగన్ పేరు పెద్ద అక్షరాల్లో ఉందని ఈ విగ్రహంపై దాడి చేయడం సరికాదన్నారు దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. విగ్రహం విధ్వంసం చేసిన వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. టిడిపి నాయకులు మెరుగల మణికుమార్ , బిక్కు నాయక, జనసేన పార్టీ నాయకులు పాలకాయల వెంకట్ గారు మరియు బట్టు సురేంద్ర గారు పాల్గొన్నారు.

గుంటూరులో వైసిపి నేతల నిరసన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విజయవాడలో అంబేద్కర్ విగ్రహం సామాజిక మహా శిల్పంపై దాడి చేయడాన్ని మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రంగా తప్పుపట్టారు. గుంటూరులోని లాడ్జి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం ఎదుట శుక్రవారం విజయవాడ ఘటనకు నిరసనగా వైసిపి నాయకులు ధర్నా చేశారు. లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ కేవలం మాజీ సిఎం జగన్ పేరును తొలగించేందుకు ప్రయత్నిస్తున్నట్టు పైకి చెబుతున్నా అంబేద్కర్ విగ్రహం ను తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుటి నుంచి వారికి నచ్చని నేతల విగ్రహాలను కూలుస్తున్నారని తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వైఎస్సార్ విగ్రహాలను ధ్వంసం చేశారని ఆయన గుర్తు చేశారు. జగన్‌పై కోపం అంబేద్కర్ విగ్రహంపై చూపారన్నారు. వైసిపి నాయకులు మోదుగుల వేణుగోపాలరెడ్డి, నూరిఫాతిమా, కొత్త చిన్నపరెడ్డి, పురుషోత్తం, బత్తుల దేవానంద్, మందపాటి శేషగిరిరావు, నిమ్మకాయల రాజ్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి సిఎం ఆశీస్సులు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న కావడి సుమ పుట్టిన రోజు సందర్భంగా సిఎం చంద్రబాబునాయుడు శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా తన తండ్రి కృష్ణతో కలిసి సిఎం కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు విద్యార్థికి స్వీటు తినిపించారు. మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు.

నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-తెనాలి

పంచాయతీరాజ్ చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఇష్టానుసారంగా వ్యవహిస్తున్న కొలకలూరు గ్రామ సర్పంచ్‌పై పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి సభ్యులు కాలిశెట్టి ఫణికుమార్ ధ్వజమెత్తారు. స్థానిక శివాలయం కూడలిలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీ సర్వసభ్య సమావేశాలు పంచాయతీ కార్యాలయంలోనే నిర్వహించాల్సిఉన్నా అందుకు భిన్నంగా సచివాలయాల్లో నిర్వహిస్తున్నారన్నారు. పంచాయితీలో అభివృద్ధిలేకున్నా, రూ.98లక్షల నిధులు గోల్‌మాల్ అయ్యాయని ఆరోపించారు. పంచాయతీ విద్యుత్ బిల్లులు రూ.2,03కోట్లకు పైగా బకాయిలు పెట్టారని, అధికారుల నుంచి డిమాండ్ నోటీస్ వచ్చినా స్పందించటం లేదన్నారు మరో ఏడాది మాత్రమే పదవీకాలం ఉన్న నేపధ్యంలో పంచాయితీ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. గతంలో రెండు సార్లు సర్పంచ్ చెక్‌పవర్ రద్దు కావటమే అవకతవకలకు నిదర్శనంగా చెప్పారు. తక్షణమే పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి, దుర్వినియోగమైన నిధులను రాబట్టాలని, సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో జనసేన నాయకులు తోట నరేంద్ర పాల్గొన్నారు.

పంట కాలువకు నీరు విడుదల చేస్తున్న అమరా సుబ్బారావు తదితరులు

ఖరీఫ్ పంటలకు సాగునీరు విడుదల

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు ఆధ్వర్యంలో శుక్రవారం ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం ద్వారా ఖరీఫ్ పంటలకు నీటిని ప్రత్యేక పూజల అనంతరం అమరా సుబ్బారావు, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మోటార్ స్విచ్ ఆన్ చేసి పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా అమరా సుబ్బారావు మాట్లాడుతూ ఆంధ్రరత్న పంపింగ్ స్కీం ద్వారా మోటర్లు ఆన్ చేసి దిగువున ఉన్నటువంటి కుంచనపల్లి, ప్రాతూరు, గుండిమెడ, చిర్రావూరు, రామచంద్రాపురం, కొండూరు తదితర గ్రామాల ప్రాంతాల వరకు సాగు చేయడానికి ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం ద్వారా నీరు వెళుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని విమర్శించారు. గతంలో సెప్టెంబరు, అక్టోబర్ నెలలో వీటిని విడుదల చేసేవారని దానివల్ల రైతులకు ఎటువంటి ప్రయోజనము కలగలేదని అన్నారు. ఈ నెల ఆగస్టు 15వ తేదీన తల్లికి వందనం, అన్నా క్యాంటీన్ల, ఉచిత బస్సు ప్రయాణం,ప్రారంభించటం జరగబోతుందని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ చిర్రావూరు గ్రామ పార్టీ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు,గుండిమెడ గ్రామ టీడీపీ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు,ప్రాతూరు గ్రామ టీడీపీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్,టీడీపీ జనసేన నాయకులు కొవ్వూరి సురేష్, పోకల పాములు, మేడూరి సూరి బాబు, పోకల శివయ్య, అకరంశెట్టి వెంకటనారాయణ, వీరిశెట్టి శివయ్య, కాటూరి రమేష్, పి.ప్రకాష్,(ఐసి)అసిస్టెంట్ ఆఫీసర్ టి.సుబ్బారావు, ఏఈ వనిత, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు ఐఆర్ఎస్ అధికారుల బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కేంద్ర జి.ఎస్.టి శాఖకు చెందిన ఇద్దరు అడిషనల్ కమిషనర్లు గుంటూరులో ఒకేరోజు నూతన బాధ్యతలు చేపట్టారు. గుంటూరు రింగురోడ్డు లోని జి.ఎస్.టి, కస్టమ్స్ అప్పీల్స్ కమిషనరేట్ అడిషనల్ కమిషనర్ గా నూతలపాటి సౌమ్య శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించగా, గుంటూరు కన్నవారితోట జి.ఎస్.టి ప్రధాన కార్యాలయ అడిషనల్ కమిషనర్ గా ఎన్.మధు సూదనరెడ్డి శుక్రవారం మధ్యాహ్నం కొత్త బాధ్యతలు తీసుకున్నారు. నూతలపాటి సౌమ్య విజయవాడలోని కస్టమ్స్ హెడ్ క్వార్టర్స్ నుంచి బదిలీపై గుంటూరుకు రాగా, మధుసూదనరెడ్డి అప్పీల్స్ కమిషనరేట్ (గుంటూరు) నుంచి జి.ఎస్.టి కమిషనరేట్ (గుంటూరు)కు రొటేషన్ పై వచ్చారు.

శాటిలైట్ లాంచింగ్ ఒక అద్భుత ప్రక్రియ

విజ్ఞాన్ వర్సిటీలో జాతీయ అంతరిక్ష దినోత్సవ సభలో డాక్టర్ ప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న ప్రసాద్

శాటిలైట్ లాంచింగ్ ఒక అద్భుత ప్రక్రియ అని షార్ మాజీ డైరెక్టర్, చంద్రయాన్-1 మిషన్ డైరక్టర్, విజ్ఞాన్స్ యూనివర్సిటీ పూర్వ వీసీ పద్మశ్రీ డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని 'శాటిలైట్ లాంచింగ్' అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ వివిధ రకాల పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ శాటిలైట్ లాంచింగ్ సందర్భాలలో అనుసరించే విధానాలు, పద్ధతులను వివరించారు.శాటిలైట్ లాంచింగ్ చేయడానికి ముందు, నిర్ణీత కక్ష్యలోకి వెళ్లడానికి తీసుకోవాల్సిన జాగ్రతలను తెలియజేశారు. శాటిలైట్లో ఏ రకమైన విడిభాగాలు అమరుస్తారు, వాటి బరువులు, వాటి లక్ష్యాలేమిటో విద్యార్థులతో పంచుకున్నారు. వివిధ ఇంజినీరింగ్ విభాగాలైన స్పేస్ లక్షణాలు విద్యార్థులు ఎలా వినియోగించాలో తెలియజేశారు.కార్యక్రమంలో విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అతిథులను సత్కరిస్తున్న కాలేజి యాజమాన్యం

ఫార్మసీ రంగంలో ఉపాధి అవకాశాలపై సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూఫార్మసీ కళాశాలలో ఫార్మసీ రంగంలో అన్వేషణ, అభివద్ధి చెందుతున్న ఉపాధి అవకాశాలు అనే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గాడ్జియాన్ మెడికల్ సిస్టమ్స్, ముంబై ఫార్మా ఐ.టి.వింగ్ ప్రాంతీయ మేనేజర్ జి.వెంకటబాలకష్ణ మాట్లాడుతూ ఆరోగ్యశాఖలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన హెల్త్ డిజిటలైజేషన్, టెలీమెడిసిన్, టెలీఫార్మసీ, స్పెషాలిటీ ఫార్మసీ, రూరల్ హెల్త్‌కేర్, రిమోట్ హెల్త్ కేర్, మెడికల్ కోడింగ్, ఫార్మకో విజిలెన్సు లాంటి విభాగాలలో ఫార్మసీ నిపుణులకు ఉన్న ఉపాధి అవకాశాలను వివరించారు. ఫార్మసీ నిపుణులు ఆయా రంగాలలో రాణించుటకు ఫార్మసీ విద్యతోపాటు స్టాటిస్టికల్ అనాలసిస్ సిస్టమ్, క్లౌడ్ మైక్రోసాఫ్ట్ వంటి సాఫ్ట్‌వేర్ రంగంలో ఏదైనా సర్టిఫికెట్ కోర్సులను చేయటం ద్వారా ఫార్మా రంగంలో ఉన్నత పదవులు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదన రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ ఎ.ప్రత్యూష పాల్గొన్నారు.

కొత్త మోడల్ కార్డును విడుదల చేస్తున్న పాములపాటి కిరణ్

మార్కెట్‌లోకి నిస్సాన్ ఎక్స్ ట్రయల్ కారు

ప్రజాశక్తి-గుంటూరు

నిస్సాన్ కంపెనీ ఎక్స్ ట్రయల్ 7 సీటర్ కారును గుంటూరులోని ఎక్స్‌ప్రెస్ నిస్సాన్ షోరూంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షోరూం మేనేజింగ్ డైరెక్టర్ పాములపాటి కిరణ్ మాట్లాడుతూ నిస్సాన్ ఎక్స్ ట్రయల్ కార్డు అత్యాధునిక ఫ్యూచర్స్ కలిగి ఉందన్నారు. విసి టర్బో ఇంజన్, 360 డిగ్రీ కెమెరా, పనోరమిక్ ఎలక్ట్రికల్ సన్‌రూఫ్, 7 ఎయిర్ బ్యాగులు, ఆల్ వీల్ డిస్క్ బ్రేక్‌లు ఉన్నాయని తెలపిఆరు. మూడు రంగులలో ఈ వాహనం లభిస్తుందని చెప్పారు. బుకింగ్ కోసం 9121144848 నంబరులో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కోనేరు శ్రీధర్, డాక్టర్ అట్లూరి పల్లవి, అట్లూరి అనిల్, షోరూం జనరల్ మేనేజర్ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి : ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు మిర్చి యార్డుకు సమీపంలోని కొత్తకాలనీలో శుక్రవారం తెల్లవారుజామున పోలీసు అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్డన్‌సెర్చ్‌లో భాగంగా జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ కూడా స్వయంగా పాల్గొన్నారు. పత్రాలు లేని 18 వాహనాలు స్వాధీనం చేసు కున్నారు. ఎస్‌పి సతీష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుమానిత వ్యక్తులపై నిఘా పెట్టినట్టు తెలిపారు. సమస్యా త్మక ప్రాంతాలపై దృష్టి పెట్టినట్టు తెలిపారు. అసాంఘిక శక్తులు, నేరస్థులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, సామాన్య ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం జరుగుతోందని తెలిపారు. ప్రజలు తమ సహకారాన్ని అందించాలని, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమచారాన్ని పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్‌పితో పాటు అదనపు ఎస్‌పిలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, డిఎస్‌పి సుబ్బారావు, శివాజీ, నగరంపాలెం సిఐ మధుసూధనరావు, పట్టాభిపురం సిఐ కిరణ్, వట్టి చెరకూరు సిఐ ఉదయ్‌బాబు, వెస్టు ట్రాఫిక్ సిఐ శ్రీనివాసరావు, నల్లపాడు సిఐ వంశీధర్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాలకు హాజరుకానున్న మంత్రులు

గుంటూరుకు లోకేష్, పల్నాడుకు నాదెండ్ల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆగస్టు 15న జిల్లా కేంద్రాల్లో పతాకావిష్కరణలకు మంత్రులను ప్రభుత్వం ఎంపిక చేసింది. గుంటూరులో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పల్నాడులో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరిస్తారు. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం జిల్లా ఇన్ ఛార్జి మంత్రులను ప్రకటిచించకపోవడంతో ప్రొటోకాల్‌శాఖ ఈ జాబితాను విడుదల చేసింది.

నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నగరంలో ట్రాఫిక్ రద్దీ క్రమబద్ధీకరణకు గుంటూరు నగరపాలక సంస్థ, ట్రాఫిక్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా రహదారులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై ప్రతిపాదనలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశంలో కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి ఎస్పీ సతీష్ కుమార్‌తో కలసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు వెంటనే కూడళ్ళలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు జిఎంసి చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ జామ్‌లు జరగకుండా అవసరమైన ప్రాంతాల్లో నగర రహదారులపై డివైడర్లు, సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ద్విచక్ర, త్రిచక్ర వాహనదారులు, పాదచారులు సర్వీస్ రోడ్డులోనే ప్రయాణించేలా చూడాలన్నారు. ఆటోలలో నిర్దేశించిన స్థాయి కంటే ఎక్కువ మంది ప్రయాణించకుండా తనిఖీ చేయాలన్నారు. నగరంలోని రహదారులపై పాట్ హెూల్స్‌ను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టాలన్నారు.ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ప్రముఖ వ్యాపార సంస్థల సీఎస్ఆర్ నిధుల ద్వారా ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలిం చాలన్నారు. ముఖ్య కూడళ్ళ వద్ద యూటర్న్, ఫ్రీ లెఫ్ట్ టర్నింగ్‌ను ప్రత్యేకంగా ప్లాస్టిక్ కోన్లతో డివైడర్లు ఏర్పటు చేయాలన్నారు. ఈ సందర్భంగా రహదారి ప్రమాదాలకు గురైన బాధితులను సకాలంలో ఆస్పత్రికి చేర్పించి, వారి ప్రాణాలు కాపాడి గుడ్ సమ్మర్టిన్ చట్టంకు ఎంపికైన కె.శ్రీనివాసరావు, అనిల్‌కుమార్‌ను కలెక్టర్, ఎస్పీ అభినందించి, ప్రసంశ పత్రాలు అందించారు. సమావేశంలో జిల్లా ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదాలపై కిట్స్ అక్షర్‌లో అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న రాఘవరావు

కిట్స్ అక్షర్ కళాశాలలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం రహదారి భద్రతపై అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో తెనాలి మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ టి.రాఘవరావు హాజరై విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.18 సంవత్సరాలు పైబడిన వారు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లా డుతూ వాహనాలు నడుపుతూ ప్రమాదలకు గురవుతున్నారన్నారు. బైక్ నడిపేటప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి చట్టలపై అవగహన కల్పించారు. ర్యాష్ డ్రైవింగ్ వలన ప్రమాదాలకి గురై తల్లితండ్రులకు శోకాన్ని మిగల్చొదని తెలి పారు.అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ జి.అమృతరాణి మాట్లాడుతూ ట్రిపుల్ రైడింగ్ చేయ్యటం వలన ఎక్కువ ప్రమాదాలు జరుతున్నాయని, సిగ్నల్స్ తప్పక పాటించాలన్నారు. బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ కార్ నడిపేటప్పుడు సీట్‌బెల్ట్ తప్పక ధరించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకోటయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్విజ్‌లో టిజెపిఎస్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

జిల్లా లెప్రసీ,ఎయిడ్స్, టి.బి నియంత్రణ విభాగంవారు జిల్లా స్థాయిలో ఇంటర్ విద్యార్థులకు స్థానిక టిజెపిఎస్ కాలేజిలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కళాశాల విద్యార్థులు కె.రాజ్‌కుమార్, యస్.కె. మహబూబ్ సుభాని మొదటి స్థానం సాధించి రూ.5వేలు నగదు బహుమతి సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మేజర్ ఏబిపి మనోహర్ తెలియ చేశారు. అంతే కాకుండా రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలోనూ వీరు పాల్గొంటారన్నారు. చదువుతో పాటు మానసిక వికాసాన్ని కలిగించే ఇటువంటి పోటీలలో ప్రతి ఒక్క విద్యార్థి పాల్గొనాలని చెప్పారు. బహుమతులు పొందిన విద్యార్థులను కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాంసుందర్, వాసవి విద్యానిధి కమిటీ సెక్రటరీ పోలిశెట్టి నాగసుందరం, కళాశాల సెక్రటరీ కె.వి.బ్రహ్మం పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా అధికారి డాక్టర్. జె.వి.సుధీర్‌కుమార్, ఆర్.జయశైలజ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే వర్సిటీకి న్యాక్ 'ఎ ప్లస్' గ్రేడ్

వీసి ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంకు సమిష్టి కృషితోనే న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధ్యమైందని వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు అన్నారు. న్యాక్ కౌన్సిల్ నుంచి గురువారం వర్సిటీ కేటాయించిన న్యాక్ గ్రెడును నిర్ధారిస్తూ ప్రత్యేక సర్టిఫికెట్‌ను వర్శిటీకి పంపించారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విసి మాట్లాడుతూ గ్రేడు సాధనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. న్యాక్ ఏ ప్లస్ కు అనుసరించిన కార్యచరణను నిరంతరం కొనసాగించాలన్నారు. ముఖ్యంగా ఆధ్యాపకులు వారు చేసే పరిశోధన పబ్లికేషన్ లకు విశ్వ వ్యాప్త గుర్తింపు ఉండేలా చూడాలన్నారు. అధ్యాపకులకు ఉన్న పేటెంట్ హక్కులను మరింత విస్తృతం చేసుకోవాలని సూచించారు. బోధన పరిశోధన రంగాలలో విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంలో ఇన్చార్జ్ రెక్టర్ ప్రొఫెసర్ కె.రత్న షీలామణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం, ప్రిన్సిపాల్స్ సిద్దయ్య, ఈ. శ్రీనివాస్ రెడ్డి, ప్రొఫెసర్ జాన్సన్ , ప్రొఫెసర్ వి. వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ డి. రామచంద్రన్, ప్రొఫెసర్ వి. రవికుమార్, ఎం. సుబ్బారావు, ఎన్వీ కష్ణారావు, డాక్టర్ బ్రహ్మజీ రావు, డాక్టర్ దివ్య తేజ మూర్తి, డాక్టర్ కృష్ణసత్య తదితరులు ప్రసంగించారు.